విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శనివారం 26 జూలై 2025

# ధర్మవరపు కొండన్న వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత





- నా తండ్రి ఇచ్చిన ప్రోత్సాహమే నన్ను ఇంత దూరం తీసుకొచ్చింది
- ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ మరువలేను
- వెంకటాపురంలో పెద్ద ఎత్తున వర్ధంతి కార్యక్రమం,సేవా కార్యక్రమాలు
- పాల్గొన్న పరిటాల శ్రీరామ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు

రాప్తాడు, జూలై 25 (అనంత ప్రభ)

ఆరోజు నా తండ్రి ఇచ్చిన ప్రోత్సాహం సహకారమే నన్ను ఇంత దూరం తీసుకొచ్చిందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో ఎమ్మెల్యే సునీత తండ్రి ధర్మవరపు కొండన్న వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఘాట్ వద్ద ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో కలసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు బుక్స్, పెన్సిల్స్, వాటర్ బాటిల్స్ వంటి సామాగ్రి అందజేశారు. ఆ తర్వాత యల్లమ్మ అమ్మవారికి ఎమ్మెల్యే సునీత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత తన తండ్రితో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చిన్నప్పటి నుంచి ఆయన ప్రోత్సాహం వలనే ఈ స్థాయికి వచ్చానన్నారు. పరిటాల రవి మరణం సమయంలో ఆయన నాకు ఎంతో అండగా నిలిచి మనో ధైర్యాన్ని ఇచ్చారన్నారు. ఒక ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవ చేయడం చూసి.. ఎంతో ఆనందించే వారని సునీత అన్నారు.....

## 5.11లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత

రాప్తాడు నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ కింద ఎమ్మెల్యే పరిటాల సునీత సాయం అందించారు. వెంకటాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో మందికి ఐదు లక్షల 11 వేల రూపాయలు విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమ-యంలో ఇది తమకు ఉపయోగపడుతుందన్నారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. కొన్ని సార్లు అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్య శ్రీ వర్తించని వారు ప్రైవేటు ఆసుపత్ర-ుల్లో చికిత్సలు పొందుతుంటారన్నారు. ఇలాంటి వారికి కూడా అండగా ఉండాలన్న ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నారన్నారు.

# ధర్మవరం ఆర్డిటి మైదానంలో క్రీడల మహోత్సవం ఘనవిజయం



ధర్మవరం, జూలై 25 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో ధర్మవరం టౌన్‌లోని ఆర్డిటి మైదానంలో నిర్వహించిన స్కూల్ టోర్నమెంట్ %-% సీజన్ 3 కబడ్డీ మరియు క్రికెట్ ఫైనల్ పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా, విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ క్రీడా పోటీలు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని అభివృద్ధి చేయడమే కాక, బహుముఖ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా నిలిచాయి. ఫైనల్ పోటీలకు ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు హాజరై, మ్యాచ్‌లను ప్రారంభించి, విజేతలకు ట్రోఫీలు అందజేశారు. బాలికల విభాగంలో కబడ్డీలో మున్సిపల్ హై స్కూల్, కొత్తపేట విజేతగా నిలవగా, కేజీబీవీ మోటుమర్ల రన్నరప్‌గా నిలిచింది. బాలుర విభాగంలో ఎస్పీసీఎస్ రైల్వే స్కూల్, కొత్తపేట జట్టు విజేతగా, జెడ్పీహెచ్ఎస్ గొట్లూరు జట్టు రన్నరప్‌గా నిలిచింది. క్రికెట్ పోటీల్లో బాలికల విభాగంలో మున్సిపల్ స్కూల్ కొత్తపేట జట్టు విజేతగా, ఏపీ మోడల్ స్కూల్ రన్నరప్‌గా నిలిచింది. బాలుర విభాగంలో ఎస్పీసీఎస్ రైల్వే హై స్కూల్ విజేతగా, ఏపీ మోడల్ స్కూల్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులలో ప్రతిభ, క్రీడా నైపుణ్యాలను వెలికితీసే ఈ తరహా పోటీలు ఎంతో అవ-సరం. మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ గారి మార్గదర్శనంలో ధర్మవరం నియోజకవర్గంలో విద్య, క్రీడా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది అని పేర్కొన్నారు. క్రీడా పోటీలు విజయవంతం కావడంలో కీలకంగా వ్యవహరించిన ఉపాధ్యాయులు, సిబ్బంది, మరియు స్పాన్సర్లను ఈ సందర్భంగా శాలువాలు కప్పి సన్మానించడం జరిగింది. విద్యార్థుల కృషి, టీచర్ల నిబద్ధత, సంఘటిత సహకారం ఈ టోర్నమెంట్‌ను ఘనవిజయంగా నిలిపిందని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షుడు ఆకులేటి భాస్కర్, బీజేపీ నాయకులు బిల్లే శ్రీనివాస్, పోతుకుంట రాజు, జూటూరు వెంకటేష్, పోతులనగేపల్లి లక్ష్మీనారాయణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# రస బసగా సాగిన సర్వసభ్య సమావేశం





- ప్రోటోకాల్స్ పరిస్థితి దేవుడేరుకు
- సమావేశంలోకి చొరబడి రచ్చ రచ్చ చేసిన తెదేపా నాయకులు
- అక్టోబర్ 24న జరిగిన (పల్లె పండుగ) పనుల నిధుల మంజూరు కు అడ్డంకి తో రచ్చ
- అర్థాంతరంగా ముగిసిన సమావేశం



ఆత్మకూరు, జూలై 25 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం రోజున ఎంపీపీ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం సజావుగా సాగుతున్న సమయంలో ప్రోటో కాల్స్ ని మరిచిన అధికార పార్టీకి చెందిన పలువురు నాయకులు అర్ధాంతరంగా సర్వసభ్య సమావేశంలోకి చొరబడి సమావేశాన్ని అడ్డుకోగా ఒక గంట పాటు సభలో సమావేశానికి అంతరాయం కలగగా ఎంపీడీవో విజయలక్ష్మి ఇరువురికి సర్ది చెప్పడానికి ప్రయత్నించగా చేసిన ప్రయత్నం విఫలం కావడంతో చేసేది ఏమీ లేక మండల అభివృద్ధి అధికారి, ఎంపీపీ మిన్న కుండి పోయారు. దాంతో మండల అభివృద్ధి భవిష్యత్ కార్యాచరణపై దృష్టి సాధించలేకపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చి రాగానే మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అక్టోబర్ 24న పనులు ప్రారంభించి పనులు పూర్తి చేసిన విషయం అందరికీ తెలిసిందే... పల్లె పండుగ వారోత్సవాలలో జరిగిన పనుల నిధుల మంజూరుకు ఎంపీపీ అడ్డంకి , నిధులు మంజూరుకు అడ్డుకట్టు వే స - ్తున్నారని (ఎంపీటీసీ, ఎంపీపీ నిధులకు) శాంక్షన్ కి అనుమతి తీర్మానం ఇవ్వకుండా నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారంటూ సమస్యను లేవనెత్తారు. దాంతో సమస్య తీవ్రతకు దారి తీసింది. సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన మండల అభివృద్ధి అధికారి, ఎంపీపీ సమన్వయ లోపంతో అభివృద్ధి కి అడ్డంకి అన్నది స్పష్టంగా కనిపిస్తోందని మండలంలో ఇటీవల నూతనంగా జరిగిన సిమెంట్ రోడ్లు నిర్మాణం పశువుల షెడ్లు నిర్మాణం, నీటి తొట్టల నిర్మాణం తదితర పనులు పూర్తి అయి 10 నెలలు అవుతున్నా ఎంపీటీసీ,ఎంపీపీ నిధులకు తీర్మానం ఇవ్వకపోవడంతో ఒకరిపై ఒకరు ప్రశ్నల వర్షం కురిపించుకుంటూ సర్వసభ్య సమావేశం వాడి వేడిగా సాగింది. దాంతో సమస్య తీవ్రతకు దారితీయగా వైస్ ఎంపీపీ విజయ్ కుమార్ నాయక్ జోక్యం చేసుకోవడంతో సమస్య సద్దుమణిగింది

# బాబు పాలనలో మోసం గ్యారెంటీ -నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం, జూలై 25 (అనంత ప్రభ)

రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలకు ష్యూరిటీ లేకపోగా మోసం మాత్రం గ్యారెంటీ అని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు.నగరంలోని 5,10 వ డివిజన్ ల పరిధిలో శుక్రవారం నిర్వహించిన 'బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ' కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు చేసిన మోసాలను వివరించారు. ప్రతి మహిళకు నెలకు 1500 రూపా-యలు ఇస్తామని చంద్రబాబు ఎన్నికల ముందు కల్లబొల్లి కబుర్లు చెప్పారన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదన్న నిజాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.గతంలో ఎన్నడూ లేని రీతిలో వైసీపీ హయాంలో నగరంలోని అన్ని ప్రాంతాల్లో అభిరుద్ది పనులు చేపట్టడం జరిగిందన్నారు.ప్రధానంగా పేదలు నివసించే కాలనీల అభిరుద్దికి పెద్దపీట వేశామని 5 వ డివిజన్ పరిధిలో రూ,2.21 కోట్లు,10వ డివిజన్ పరిధిలో రూ,1.5 కోట్లు ఖర్చు చేసి మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. యంత్రాలు వెళ్లలేని చిన్న చిన్న వీధులలో సైతం మనుషుల చేత మెటీరియల్ తీసుకువెళ్లి సిమెంట్ రోడ్లు,డ్రైనేజీలు ఏర్పాటు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు.అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాత్రం వైసీపీ హయాంలో గంపడు మట్టి కూడా వే-యలేదని పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారని వీధులలో తిరిగితే అభిరుద్ది కనపడుతుందన్నారు.వే-ుము కాలనీ లకి వెళ్తే ఒక వృద్ధుడు వచ్చి ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో కనిపించారని ఇప్పటి వరకు మళ్ళీ తిరిగి చూడలేదని,మా సమస్యలు ఏమిటో కూడా పట్టించుకున్న పాపాన పోలేదని మా వద్దకు వచ్చి చెపుతున్నాడని కూటమి పాలనలో ప్రజాప్రతినిధుల తీరు ఇలాగ ఉందని మేయర్ వసీం పేర్కొన్నారు.హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలిన కూటమి ప్రభుత్వం పాలనను నిలదీయటానికి వైసిపి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు.ఆయా కార్యక్రమాలలో కార్పొరేటర్లు జయలలిత,సుమతి,దేవి,లక్ష్మీదేవి, అనిల్ కుమార్ రెడ్డి,సాకే చంద్ర,శ్రీనివాసులు,వైసీపీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి,చింతా సోమశేఖర్ రెడ్డి,రిజ్వాన్,ఆమర్నాథ్ రెడ్డి,శివశంకరయ్య,తిరుపాల్ రెడ్డి,తానిషా,రాధాకృష్ణ, పవన్,కాకర్ల శీనా,ఇమ్రాన్,దాదా ఖలందర్ ,ఉదయ్ కుమార్,రాధా యాదవ్,రాజ కుల్లాయప్ప, అశోక్,శ్రీకాంత్ రెడ్డి, ఫక్రుద్దీన్,వినయ్,లాలూ,సంజీవరెడ్డి, వెంకటరామిరెడ్డి, తరుణ్,ముత్యాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీ దాడులు పై నిరసనగా ఈనెల 30 వ తారీకున మహాధర్నా



అనంతపురం, జూలై 25 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు ఉమ్మడి అనంతపు రం జిల్లాలో ఇటీవల కాలంలో జరిగిన ఎస్సీ ఎస్టీలపై జరిగిన దాడులకు నిరసనగా ఈనెల 30వ తేదీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు మహా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టాలని దళిత గిరిజన సంఘాల అందరూ కలిసి నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహము ముందు కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. జిల్లాలో ఉన్నటువంటి దళిత గిరిజన సంఘాల,నాయకులు ప్రజలు,మహిళలు, విద్యార్థులు ఎస్టీ ఎస్సీ ఉద్యోగ సంఘాల నాయకులు ధర్నా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా దళిత గిరిజన సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఇటీవల దళితులపై దాడులు పెరిగి పోయినాయి. కౌంటర్ కేసులు ప్రతి ఎస్సీ ఎస్టీ కేసుకి నమోదు చేస్తున్నారు. చార్జ్ సీట్లు వేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో నెరమెట్ల ఎల్లన్న ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు, బండారు కుళ్లాయప్ప సబ్ డివిజనల్ కమిటీ సభ్యులు, ఎమ్మెస్ ఎఫ్ నగేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చెన్నకేశవులు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, బాణశి, సీనా యువజన నాయకులు, బండారు చంద్ర శేఖర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఆర్పిఎస్, దిమ్మగుడి రామాంజనేయులు ఎంఆర్పిఎస్ నాయకులు చిన్న పెద్దన్న ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు చెన్నంపల్లి ఓబులేష్ సార్ , చిన్న ఆంజనేయులు జై భీమ్ సేన నాయకులు, బంగి ఓబుళపతి అప్ప జిల్లా అధ్యక్షులు, బడికి రాజు ఎమ్మార్పీఎస్ నాయకులు,వరప్రసాద్ విద్యార్థి నాయకులు, మండల పకీరప్ప ఎమ్మార్పీఎస్ నాయకులు. కడదురుగుంట రామచంద్ర, హం పా పురం కేసు గళ్ళ నారాయణస్వామి. వరుణ్, ఎస్సీ ఎస్టీ ఫోరం నాయకులు,మారుతి ప్రసాద్, సత్యమయ్య ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, సంజీవులు,, మీనుగా రామాంజనే-యులు ఎస్సి ఫోరం నాయకులు దేవరాజు. లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీ దాడులు పై నిరసనగా ఈనెల 30 వ తారీకున మహాధర్నను విజయవంతం చేయండి



అనంతపురం, జూలై 25 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు ఉమ్మడి అనంతపు రం జిల్లాలో ఇటీవల కాలంలో జరిగిన ఎస్సీ ఎస్టీలపై జరిగిన దాడులకు నిరసనగా ఈనెల 30వ తేదీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు మహా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టాలని దళిత గిరిజన సంఘాల అందరూ కలిసి నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహము ముందు కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. జిల్లాలో ఉన్నటువంటి దళిత గిరిజన సంఘాల,నాయకులు ప్రజలు,మహిళలు, విద్యార్థులు ఎస్టీ ఎస్సీ ఉద్యోగ సంఘాల నాయకులు ధర్నా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా దళిత గిరిజన సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఇటీవల దళితులపై దాడులు పెరిగి పోయినాయి. కౌంటర్ కేసులు ప్రతి ఎస్సీ ఎస్టీ కేసుకి నమోదు చేస్తున్నారు. చార్జ్ సీట్లు వేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో నెరమెట్ల ఎల్లన్న ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు, బండారు కుళ్లాయప్ప సబ్ డివిజనల్ కమిటీ సభ్యులు, ఎమ్మెస్ ఎఫ్ నగేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చెన్నకేశవులు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, బాణశి, సీనా యువజన నాయకులు, బండారు చంద్ర శేఖర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఆర్పిఎస్, దిమ్మగుడి రామాంజనేయులు ఎంఆర్పిఎస్ నాయకులు చిన్న పెద్దన్న ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు చెన్నంపల్లి ఓబులేష్ సార్ , చిన్న ఆంజనేయులు జై భీమ్ సేన నాయకులు, బంగి ఓబుళపతి అప్ప జిల్లా అధ్యక్షులు, బడికి రాజు ఎమ్మార్పీఎస్ నాయకులు,వరప్రసాద్ విద్యార్థి నాయకులు, మండల పకీరప్ప ఎమ్మార్పీఎస్ నాయకులు. కడదురుగుంట రామచంద్ర, హం పా పురం కేసు గళ్ళ నారాయణస్వామి. వరుణ్, ఎస్సీ ఎస్టీ ఫోరం నాయకులు,మారుతి ప్రసాద్, సత్యమయ్య ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, సంజీవులు,, మీనుగా రామాంజనే-యులు ఎస్సి ఫోరం నాయకులు దేవరాజు. లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



యాడికి, జూలై 25 (అనంత ప్రభ)
సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు తెలిపారు. శుక్రవారం యాడికి మండలంలోని తిప్పారెడ్డి పల్లి గ్రామంలో తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని కన్వీనర్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ, గ్రామంలోని సమస్యలను కూడా తెలుసుకుంటూ వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని టిడిపి నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నరసింహ చౌదరి, ఆది, అంబటి నాగిరెడ్డి, ఖాదర్ వలీ మిట్ట, పాండు, కిట్టు, బుడ్డే,శివ నారాయణ, వీరయ్య, ఫక్రుద్దీన్ తదితర తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 27 శ్రీ భైరవలింగేశ్వర స్వామి 49వ వార్షికోత్సవం



యాడికి, జూలై 25 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని యాడికి భైరవకొండ పైన వెలిసిన శ్రీ విజయాంబికా సమేత భైరవలింగేశ్వర స్వామి 49వ వార్షికోత్సవాన్ని ఈనెల 27న ఆదివారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. శ్రీ భైరవలింగేశ్వర స్వామి 49 వ వార్షికోత్సవం సందర్భంగా భక్తాదుల చేత స్వయంగా నీటితో అభిషేకం చేయించబడునని అనంతరం పంచామృత అభిషేకం అర్చనలు తదితర ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, కావున భక్తాదులు స్వామివారిని దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ వారు తెలిపారు.

## ఒకటవ డివిజన్ మహాత్మాగాంధీ కాలనీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



అనంతపురం, జూలై 25 (అనంత ప్రభ)
అ న ం త ్ వ ్ ర ం ్ ం క ్ ా ట వి ం యమ్.యల్.ఏ.దగ్గుపాటి ఆదేశాల ప్రకారం ఈరోజు ఒకటావా డివిజన్ యమ్.జీ.కాలనీ యందు ఇంటి ఇంటికి కాలనీ ప్రజలను సూపర్ సిక్స్ పథకాలు,వృద్యాపి పెన్షన్ తల్లికి వందనంగురించి వివరాలు తెలుసుకోవడం జరిగింది. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నసుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఒకటవ డివిజన్ మహాత్మాగాంధీ కాలనీలోనిర్వహించడం జరిగింది తెలుగుదేశంపార్టీ అభిమానులు నాయకులుఈ కార్యక్రమం లోకాంట్రాక్టర్ రాము,బోయ నగేష్ జనార్ధనరెడ్డి ఇతర తెలుగుదేశం మిత్ర బృదాం పాలుగోన్నారు.

## జూలై 31 లోపు పంట భీమా చేయించుకోండి,ఏవో శుభకర్



కూడేరు, జూలై 25 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లాలో పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా కింద జిల్లాలోని పత్తి, వేరుశనగ, దానిమ్మ, బత్తాయి, టమాట, మరియు అరటి పంటలకు ఈనెల 31-07-2025 లోపు పంట భీమా చేసుకోవాలని అదే విధంగా ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన కింద కంది,పప్పు శనగ, ఎర్ర మిరప, జొన్న, మొక్కజొన్న, ఆముదం పంటలకు ఈనెల 31-07-2025 లోపు మరియు వరి పంట కు 15-08-2025 లోపు పంట భీమా చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు.

## విడపనకల్లులో మండల సర్వసభ్య సాధారణ సమావేశం



విడపనకల్లు, జూలై 25 (అనంత ప్రభ)
మండల కేంద్రంలోనున్న మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కరణం పుష్పావతి భీమిరెడ్డి అధ్యక్షతన,ఎంపీడీవో షకీలా బేగం ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీపీ కరణం పుష్పావతి భీమిరెడ్డి మాట్లాడుతూ మండలంలో ఉన్న పలు గ్రామాల సమస్యలు పరిష్కారానికి అధికారులంతా చిత్తశుద్ధితో ప్రజాప్రతినిధుల సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు.అలా కాకుండా ప్రజాప్రతినిధులైన సర్పంచులను,ఎంపీటీసీలను విస్మరిస్తుండడంతో సభకు హాజరుకాలేమని మాదృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా పలువురు అధికారులకు ఒకటి గుర్తుంచుకోవాలని,ప్రభుత్వాలు శాశ్వతం కాదని,ప్రతిఒక్క అధికారి అందరి సహకారంతో,సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి కృషి చేయాలన్నారు.నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి పట్ల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు.సభకు హాజరుకాని మండల స్థాయి అధికారులపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామన్న ప్రజాప్రతినిధులు.జడ్పిటిసి హనుమంతు,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భాస్కర్,ఈవోపిఆర్డి సత్యబాబు,పలువురు ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు

## పదోన్నతులు కల్పించాం...మెరుగైన విధులతో మంచి సేవలు అందించండి



అనంతపురం, జూలై 25 (అనంత ప్రభ)
ఏఎస్సైలు నుండీ ఎస్సైలుగా పదోన్నతులు కల్పించాం. మెరుగైన విధులతో ప్రజలకు మంచి సేవలు అందించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ సూచించారు. అనంతపురం జిల్లాలలో పని చేస-్తున్న 1990 బ్యాచ్ కు చెందిన 24 మంది ఏఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతి కల్పించారు. జిల్లా పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులతో కలిసి పదోన్నతి పొందిన ఎస్సైలు శుక్రవారం ఎస్పీ గారిని జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యుడు మరియు ఎస్సైగా పదోన్నతి పొందిన సాకే త్రిలోక్ నాథ్ జిల్లా ఎస్పీ గారికి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనతి కాలంలోనే వేగంగా పదోన్నతులు ఇవ్వడంలో జిల్లా ఎస్పీ తీసుకున్న చొరవ, కృషి పట్ల వీరంతా హర్షం వ్యక్తం చేశారు. పదోన్నతి పొందిన ఎస్సైలతో పాటు జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తాం.. ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం, జూలై 25 (అనంత ప్రభ)
కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కళ్యాణదుర్గం పట్టణంలో ఉన్న ముస్లిం షాదిమహల్ కు తన సొంత నిధులతో మారమ్మత్తు పనులు చేసిన తీరును స్థానిక టీడీపీ నాయకులు, ముస్లిం సోదరులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డిలు పరిశీలించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చిన సమయంలో ముస్లిం సోదరులు ఇక్కడికి ఆహ్వానించగా షాది మహల్ ఉన్న తీరును చూసి ఆశ్చర్యపోయానని అంత అద్వాన్న స్థితిలో ఉందని అప్పుడు వారు మరమ్మత్తులు చేయిస్తే సామాన్య కుటుంబాలు ఇక్కడ వివాహాలు, ఇతర శుభ కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలుంటుందని కోరగా ఆరోజే మాట ఇచ్చానని చెప్పిన విధంగానే 10 లక్షల రూపాయలు స్వంత నిధులు అందించి మహల్ పైకప్పు, వంటశాల పూర్తయ్యాయని మరి కొంచెం అభివృద్ధి చేయాల్సి ఉందని తప్పకుండా అది కూడా చేయిస్తానని భరోసా ఇచ్చారు.. ఇంత అభివృద్ధి చేస్తున్న కొంత మంది వైసీపీ సైకో బ్యాచ్ వాళ్ళు అనవసరమైనా మాటలు మాట్లాడుతున్నారని కనీసం ఏ మాత్రం పట్టించుకోని, అభివృద్ధికి కాకుండా తమ స్వంత ప్రయోజనాలే ముఖ్యమనుకునే నాయకులు మాటలు మనసుకు కాస్త బాధ కలిగిస్తాయని అన్నారు.. అలాంటి వారు ఎలా మాట్లాడినా కళ్యాణదుర్గం ప్రాంతం అభివృద్దే అజెండాగా ముందుకు సాగుతానని అన్నారు..


## విద్యార్థులకు మినరల్ వాటర్ సదుపాయాన్ని కల్పించిన రుద్రమ నాయుడు



యాడికి, జూలై 25 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పా-ఠశాలలో దాదాపు 500 మంది విద్యార్థులకు త్రాగడానికి కావలసిన మినరల్ వాటర్ సదుపాయాన్ని టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఏర్పాటు చేయించారు. శుక్రవారం పాఠశాల సిబ్బంది కన్వీనర్ చేతుల మీదుగా మినరల్ వాటర్ పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. మినరల్ వాటర్ ప్లాంట్ యజమానులతో రుద్రమ నాయుడు మాట్లాడి విద్యార్థులకు కావలసిన త్రాగునీటిని ప్రతిరోజు ఏర్పాటు చేయాలని వాటికి అయ్యే ఖర్చును తానే భరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతారామాంజనేయులు మరియు ఏపీటీఎఫ్ శ్రీనివాస్ యాదవ్ విద్యార్థులకు త్రాగునీటి కోసం సహకరిస్తున్న రుద్రమ నాయుడుకి మరియు ప్లాంటు య-ంజమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు నీలకంఠారెడ్డి, విక్రమ్, పాఠశాల సిబ్బంది రవికుమార్, నవీన్, రాజశేఖర్ నాయుడు, మల్లికార్జున రాజు, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు

## మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి మరుట్లకి ఎంత దూరం ఉందో తెలుసా...?

- ప్రభుత్వ అభివృద్ధి పనులపై పర్యవేక్షణ ముసుగులో అక్రమాలు
- కూడేరు మండల ప్రజా పరిషత్ పరిషత్ కార్యాలయం పరిధిలోని గ్రామాలకు ఎంత దూరం
- మండల పరిధిలోని గ్రామాల రోడ్డు కిలోమీటర్లు రాళ్లపై రాసిన రాతలు కనిపించవా..!


Tour Dairy of Sri Narayanareddy, MPP, KUDERU for the month of 09/2024
PRESIDENT
Mandal Praja Parishad, Kuderu
STAMP RECEIPT
Received a sum of Rs.96000-00 (Rupees Ninety six thousands only) towards the providing hire vehicle charges for the period from November ... to October 2024 for 12 months only @ Rs.8000/- per month from the Mandal ...ident, Mandal Praja Parishad, KUDERU Mandal.
PAID & CANCELLED

కూడేరు, జూలై 25 (అనంత ప్రభ)
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మండల పరిధిలోని గ్రామపంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీ లోను సీసీ రోడ్ల నిర్మాణం, పశువుల షెడ్ల నిర్మాణం, నీటి తోటల నిర్మాణం, వీధి బలుపుల మరమ్మత్తు, ఉపాధి హామీ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేసి పనులు పూర్తి చేసింది. ఈ ప్రభుత్వ పనులు పర్యవేక్షణ కోసం మండల పరిషత్ అభివృద్ధి అధికారిని నియమించింది. దాంతో అదే అదునుగా ఎంపీడీవో కుల్లాయి స్వామి అక్రమాలకు పాల్పడుతూ ఆయన పనుల పర్యవేక్షణ నిర్వాహకంతో ప్రభుత్వ సొమ్మును దోచుకోవడానికి సిద్ధమయ్యారు. ప్రభుత్వ పనుల పర్యవేక్షణను అదే అదునుగా చేసుకొని పనుల పరిరక్షణలో కిలోమీటర్లు రీడింగ్ పెంచుకొని బిల్లులు సహా చేయడానికి సిద్ధమైనట్లు స్పష్టంగా కనిపిస్తోంది. మరుట్లకు వెళ్లాలంటే దాదాపు 120 కిలోమీటర్లు వస్తుందంటా.... మండల మొత్తం ఏ గ్రామానికి వెళ్లిన 35 మీలో కిలోమీటర్ల కన్నా ఎక్కువ కిలోమీటర్లు వచ్చే పరిస్థితి లేదు. అలాంటిది గ్రామాలలో జరిగిన ప్రభుత్వ పనులు పర్యవేక్షణ ముసుగులో మరుట్ల, తిమ్మాపురం, జల్లిపల్లి, గ్రామాలకు వెళ్ళినప్పుడు దాదాపు 120 కిలోమీటర్లు వచ్చిందంటు.. పైన కనిపిస్తున్న బిల్లులో దాదాపు 100 కిలోమీటర్ల పైనే రాసుకొని అక్రమాలకు పాల్పడుతూ లక్ష లక్షల రూపాయలు స్వాహా చేయడానికి సిద్ధమైనట్లు పైన కనిపిస్తున్న కౌంటింగ్ జెంట్ బిల్లులో కిలోమీటర్లే నిదర్శనం.... మండలాన్ని అభివృద్ధి చేసే అధికారే ప్రభుత్వ పనుల పర్యవేక్షణ ముసుగులో అక్రమాలకు పాల్పడుతూ ఉంటే మండల అభివృద్ధి అధికారిగా గ్రామాలను ఎలా అభివృద్ధి చేస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ పనుల పర్యవేక్షణ పేరుతో కిలోమీటర్లు పెంచి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తూ అక్రమంగా ప్రజాధనాన్ని దోచుకోవడానికి సిద్ధమయ్యారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు మండల పరిధిలోని గ్రామాలకు ఎన్ని కిలోమీటర్లు ఉన్నది స్పష్టంగా లెక్కించి పర్యవేక్షణ ముసుగులో కిలోమీటర్ల పేరుతో దుర్వినియోగానికి పాల్పడుతున్న ప్రభుత్వ పనుల పర్యవేషణ అధికారిపై వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

## ఆత్మహత్య చేసుకోబోతున్న వ్యక్తి ని కాపాడిన జైభీమ్ రాంజినేయులు



గార్లదిన్నె, జూలై 25 (అనంత ప్రభ)
గార్లదిన్నె ఈరోజు ఉదయం దాదాపు ఏనిమిది గంటల సమయంలో ఎగువపల్లి నేషనల్ హైవేరోడ్ పక్కన ఉన్నటువంటి ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో జై భీమ్ రామాంజనేయులుమార్నింగ్ వాకింగ్ చేస్తూ ఉండగానంద్యాల కు చెందిన ఒక సూపరిచుతుడు గుర్తుతెలియని వ్యక్తి నా దగ్గరకు వచ్చి రైల్వేస్టేషన్ కు దారి ఎక్కడ వెళ్లాలి రైలు పట్టాలు ఎక్కడ ఉన్నాయని అని దుఃఖంతోఅడుగుతున్న బాధపడుతూ అడిగాడు అప్పుడు నేను కల్లూరుకి వెళ్లి రైల్వేస్టేషన్ దగ్గర అవుతుంది అంటూ సమాధానం చెప్పిన కూడా బాధపడుతూ రైలు పట్టాల వైపు వెళ్తున్నాడు. నాకు అనుమానం వచ్చి నీ సమస్య ఏంటి అని నేను అడుగుతున్న నా నుంచి తప్పించుకొని రైలు పట్టాలు పైన తలపెట్టి ఆ వేక్తి ఆత్మహత్య చేసుకోవడానికి పునుకున్నాడు. అప్పుడు నేను అక్కడే ఉన్నటువంటి ఇస్తరాకులు ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఇద్దరు యువకులని పిలవగా వారు కూడా రాలేదు. అయితే నేను డయల్ 100కు వెంటనే సమాచారంతెలపడం తర్వాత పరుగుతో అతని దగ్గరికి వెళ్లి పట్టాల నుంచి బయటికి లాక్కొని వచ్చి మాటలతోసర్దిచెప్పి ఆ వేక్తిసమస్యలు వివరాలు సేకరించి నాది నంద్యాల నేను నా భార్య ఉపాధి కోసం అనంతపురంలొ వచ్చినాము నా భార్య ట్రైన్లో నుంచి దుంకింది అందుకే నేను కూడా చనిపోతాను అని నాతో చెబుతున్నాడు ఇవన్నీ గమనించిన నేను అతన్ని పెట్రోల్ బంకు వరకుపిలుచుకొని పోలీసు వారికీ అప్పగించి అతని దగ్గరే ఉండి అతను ప్రాణాలు కాపాడి. గార్లదిన్నె పోలీసు వారికిఅప్పచెప్పడం జరిగినది. అలాగే నేను డయల్ 100 ఫోన్ చేసిన వెంటనే గార్లదిన్నె ఎస్సై గౌస్ గారు స్పందించి దగ్గరలో ఉన్నటువంటి కానిస్టేబుల్ మహబూబ్ బాషాను మరియు కల్లూరు బుడగ జంగాల నాయకుడు బాబయ్యను పంపించినందుకు గార్లదిన్నె పోలీసు వారికి కృతజ్ఞతలు తెలుపుతూపోలీస్ డిపార్ట్మెంట్ కు ధన్యవాదములు తెలపడం జరిగింది.

## నాడు నేడు పేరుతో పాఠశాలల్లో పనులు అసంపూర్తిగా వదిలేశారు



కళ్యాణదుర్గం, జూలై 25 (అనంత ప్రభ)
కళ్యాణదుర్గం గడిచిన ఐదేళ్ల నాడు నేడు పేరు చెప్పి వైసీపీ ప్రభుత్వం పాఠశాలల్లో పనులు అసంపూర్తిగా చేసి వదిలేశారని దుయ్యబట్టారు..పాఠశాలల్లో మౌలికవసతులైన తాగునీరు, టాయిలెట్స్ కూడా పూర్తి చేయకుండా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కూడా ఇబ్బందులు పెట్టారని, నేడు వాటిని పూర్తి చేయడం కోసం దాతల సహకారం తీసుకుంటున్నామని, సీఎస్సార్ ఫండ్ ను కళ్యాణదుర్గం ప్రాంతంలో పాఠశాలల్లో నిలిచిపోయిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు.. కళ్యాణదుర్గం పట్టణంలోని గర్ల్స్ ఉన్నత పాఠశాలలో డ్రైనేజి పనులను వచ్చే ఆగస్ట్ మొదటి వారంలో పూర్తి చేసి ఆగస్ట్ 15 వేడుకలు జరుపుకోవచ్చని తెలిపారు.

## గాంధీ కూడలిని అభివృద్ధి చేసి.. సుందరంగా తీర్చిదిద్దుతా



కళ్యాణదుర్గం, జూలై 25 (అనంత ప్రభ)
కళ్యాణదుర్గం పట్టణంలోని గాంధీ కూడలిలో ఎప్పుడో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని మార్చి నూతన విగ్రహం ఏర్పాటుతో పాటు, అక్కడే అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం కూడా ఏర్పాటు చేసి సర్కిల్ అభివృద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు హామీ ఇచ్చారు.. అనంతరం ఆర్య వైశ్య సోదరులు ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు..

## ఉద్భవలక్ష్మి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



ఉరవకొండ, జూలై 25 (అనంత ప్రభ)
జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నాహోబిలం లోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ సమీపంలో ఉన్న ఉద్భావ లక్ష్మీదేవి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రావణ మొదటి శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రావణ మొదటి శుక్రవారం సందర్భంగా జిల్లా నలుమూల నుంచి భక్తులు తరలివచ్చారు.అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తా తగ్గుపర్తి చందూ.



ఉరవకొండ, జూలై 25 (అనంత ప్రభ)
హాస్టల్ విద్యార్థులు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించడానికి ఏఐఎస్ఎఫ్ తగ్గేదే లేదంటూ ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి చందు వెల్లడించారు

ఈ సందర్భంగా తగుపత్తి చందూ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ప్రభుత్వ హాస్టల్లో సందర్శన కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లాలోని ఉరవకొండ పట్టణంలో ఉన్న %ూఎ% హాస్టల్ ను సందర్శన చేసి విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలుఅడిగి తెలుసుకున్నారు. సమస్య ల పరిస్కారం కోసం అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరిస్తామని నియోజకవర్గం కార్యదర్శి తగ్గుపర్తి చందూ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో,కోశాధికారి రాజు జిల్లా కార్యవర్గ సభ్యులు లెనిన్ తదితరులు పాల్గొన్నారు.



## షాది మహల్ కు తనవంతుగా లక్ష రూపాయలు సాయం చేస్తున్నా.. ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి



కళ్యాణదుర్గం.(అనంత ప్రభ).కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు గారు ఈ నియోజకవర్గంలో తన స్వంత నిధులతో చేస్తున్న అభివృద్ధి కళ్ళకు కనపడుతోందని ఆయన్ను ఆదర్శంగా తీసుకుని కళ్యాణదుర్గం ముస్లిం షాది మహల్ కు తనవంతుగా లక్ష రూపాయలు నగదును ముస్లిం సోదరులు, షాదీమహల్ చైర్మన్ కు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, పట్టణ అధ్యక్షుడు శర్మాస్ సమక్షంలో అందజేశారు..

## 69 వ సచివాలయంను సందర్శించిన టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి,శ్రీమతి.స్వప్న



అనంతపురం, జూలై 25 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు అనంతపురం పట్టణం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పేదరిక నిర్మూలన కోసం పి 4 అనే కార్యక్రమం, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారి ఆదేశానుసారం, ఈరోజు అరువై తొమ్మిది వ సచివాలయం నందు సచివాలయం నందు "తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుల్జాపూర్ స్వప్న" ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది, డివిజన్ అధ్యక్షుడు కృష్ణ, యూనిట్ కో కన్వీనర్ మహేశ్వరి, బూత్ కన్వీనర్స్ నాగేంద్ర తనుష్, ఆర్వీలు, శంకర్ డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కూడేరు కేజీబీవి పాఠశాలలోకోతుల బెడద




- భయాందోళనల్లో విద్యార్థులు.
- కంచె ఏర్పాటు చేయాలని వై.సీ.పీ విద్యార్థి సంఘం డిమాండ్.

ఉరవకొండ, జూలై 25 (అనంత ప్రభ)
కూడేరు మండలంలోని కేజీబీవీ పాఠశాలలో విపరీతమైన కోతుల బెడద ఉంది. కోతులు పాఠశాల సమయంలో తరగతి గదుల్లోకి ప్రవేశించటంతో విద్యార్థుల్లో బోధన సమయంలో ఆందోళనకు గురికావాల్సి వస్తోంది. ఉపాధ్యాయులు కోతులకు పాఠాలు బోధించాల్సిన దుస్థితి ఏర్పడింది. జిల్లా విద్యాధికారులు స్పందించి కేజీబీవీ పాఠశాల చుట్టూ కంచె ఏర్పాటు చేసి కోతులు ప్రవేశించకుండా నిరోధించే దిశగా చర్యలు చేపట్టాలని వైసీపీ విద్యార్థి సంఘం నేతలు డిమాండ్ చేశారు.
అధికారులు స్పందించకుంటే తాము ఆందోళన చేపడుతామని వైసీపీ విద్యార్థి సంఘం నేతలు జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథరెడ్డి, జిల్లా కార్యదర్శి నిశాంత్ రెడ్డి నగర అధ్యక్షుడు కైలాస్ తదితరులు హెచ్చరించారు

## మాతా హుహునా సత్తి ఉత్సవాలకు కర్ణాటకకు తరలిన బంజారాలు



ఉరవకొండ, జూలై 25 (అనంత ప్రభ)
కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరు సమీపంలోని మైసూరు అంబన రోడ్డు గ్రామమునందు 26 27 తేదీలలో అత్యంత వైభవంగా నిర్వహించుచున్న బంజారా ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆహ్వానందినట్లు బంజారా సంఘం ప్రతినిధి ధర్మ రచన కమిటీ కన్వీనర్ ఎస్ కే సుబ్రహ్మణ్యం నాయక్ తెలియజేశారు శుక్రవారం స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం మాత హు హునా సత్తి ఉత్సవాలకు ఆహ్వానం రావడం సంతోషకరమని పేర్కొన్నారు బంజారా సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా సింధూ నాగరికత నుంచి నేటి ఆధునిక యుగములో కూడా ఆదర్శవంతమైన సంస్కృతి బంజారాలదని బంజారా లు జరుపుకునే ఉత్సవాలు పండుగలు శుభకార్యాలు లలో ఎంతో భావం ఆదర్శవంతమైన నీతి దాగి ఉందని తెలిపారు తండా నుంచి ముఖ్యులు ప్రముఖులు ప్రత్యేక వాహనంలో కర్ణాటక కు బయలుదేరి కార్యక్రమానికి హాజరవుతున్నామని పేర్కొన్నారు

## సబ్ ఇన్స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన వాల్మీకి ముద్దుబిడ్డలు




ఉరవకొండ, జూలై 25 (అనంత ప్రభ)
సబ్ ఇన్స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన మంచికి మారుపేరు,ప్రజాసేవే పరమావిధిగా భావించే అనునిత్యం జనం మధ్య ఉండే వాల్మీకి ముద్దుబిడ్డలు మా మామ గార్లు జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు సాకే త్రిలోకనాథ్ కి,మరో వాల్మీకి ఆణిముత్యం సూర్యనారాయణ కి,చిరు సత్కారం అందిస్తూ..భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో ఉండాలని పేద ప్రజలకు మరింత తోడుగా,బాసటగా నిలిచే శక్తిని ప్రసాదించాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను

## ఒక్కో హాస్టల్ కు పది సీట్లు పెంచి మొత్తం 620 సీట్లు కేటాయించాలి




అనంతపురం, జూలై 25 (అనంత ప్రభ)
అనంతపురం ఉమ్మడి జిల్లాలలో కే.జీ.బి.వి.లో అనంతపురం సత్యసాయి జిల్లాలో గల స్కూలులో మరియు హాస్టల్ సీట్లు పెంచి అనంతపురం యొక్క ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ మరియు జిసిడిఓ గారికి. అరువై రెండు స్కూల్ గాను ఒక్కో హాస్టల్ కు పది సీట్లు పెంచి మొత్తం 620 సీట్లు కేటాయించాలని బహుజన సమాజ్ పార్టీ యువసేన నాయకులు నరేంద్ర డిమాండ్ చేయడం జరిగింది. అందులో భాగంగా సీట్లు పెంచడమే కాకుండా హాస్టల్లోనే మౌలిక సదుపాయాలు తగ్గకుండా బడ్జెట్ను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరమే పెంచాలని కోరతున్నాం అనంతపురం జిల్లా అత్యంత వెనుకబడిన జిల్లా పేద విద్యార్థులు పట్ల కాస్త చొరవ చూపాల్సిన బాధ్యత జిల్లా అడ్మినిస్ట్రేటివ్ కలెక్టర్ గారిది కలెక్టర్ గారు చొరవ తీసుకొని కేజీబీలా కానీ గురుకుల పాఠశాలలో కానీ ప్రతి హాస్టల్లో పది సీట్లు కచ్చితంగా పెంచి అందరికీ న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకొని బలుగు బడుగు వర్గాల వారికి తోడుగా నిలుస్తారని బిఎస్పి పార్టీ తరపున కోరుతున్నాం. బీఎస్పీ అధ్యక్షులు నరేంద్ర బాబు తెలిపారు.

## స్కూలు నుండీ చెప్పాపెట్టకుండా వెళ్లిపోయిన నలుగురు పిల్లల ఆచూకీ కనుగొన్న అనంతపురం త్రీటౌన్ పోలీసులు



అనంతపురం, జూలై 25 (అనంత ప్రభ)
తిరుమలలో ఉన్న నలుగురు పిల్లలను అనంతపురం తీసుకొస్తున్న మూడవ పట్టణ పోలీసులు
కూడేరు, నార్పల, గార్లదిన్నె, గోరంట్ల మండలాలకు చెందిన నలుగురు విద్యార్థులు స్థానిక ఒకటో రోడ్డులోని పొట్టిశ్రీరాములు పాఠశాలలో 8, 9, 10 తరగతులు చదువుతూ మూడవ రోడ్డులోని బి.సి హాస్టల్ లో ఉంటున్నారు
బాగా చదువుకోవాలని లేదంటే చర్యలు తీసుకుంటామని స్కూలు టీచర్లు సూచించడంతో నలుగురు ఏకమై గురువారం సాయంత్రం చెప్పాపెట్టకుండా స్కూలు నుండీ వెళ్లిపోయారు
నలుగురు పిల్లల మిస్సింగ్ పై అనంతపురం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసిన సి.ఐ శాంతిలాల్ రంగంలోకి రెండు ప్రత్యేక బృందాలను పంపి బెంగుళూరు, తిరుపతి నగరాలలో గాలింపు చేపట్టిన పోలీసులు
టెక్నాలజీ సహాయంతో తిరుమలలో ఉన్నట్లు గుర్తించి అక్కడి పోలీసుల సహకారంతో సదరు నలుగురు విద్యార్థులను మూడవ పట్టణ పోలీసులు సురక్షితంగా హ్యాండోవర్ చేసుకుని అనంతపురం తీసుకొస్తున్నారు

## 13వ డివిజన్ ఉమా నగర్ లో ఎమ్మెల్యే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



అనంతపురం, జూలై 25 (అనంత ప్రభ)
రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు కార్యక్రమం లొ 13వ డివిజన్ ఉమా నగర్ లో ఎమ్మెల్యే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం
పెద్ద ఎత్తున పాల్గొన్న టిడిపి నాయకులు,అభిమానులు కార్యకర్తలు
ఇంటింటికి వెళ్లి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన ఎమ్మెల్యే
ప్రజల నుంచి ఎమ్మెల్యే దగ్గుపాటికి మంచి స్పందనలి
సంక్షేమ పథకాలు అందిస్తున్న తీరుపై హర్షం
స్థానికంగా ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన కాలనీవాసులు
దేశ చరిత్రలో ఎవరు చేయని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారు
రాష్ట్రంలో అభివృద్ధి చూసి ఓర్వలేకనే వైసీపీ నాయకుల విమర్శలు
ప్రజల్లో ఎక్కడ మాకు మంచి పేరు వస్తుందన్న ఆందోళన వారిలో ఉంది
గతంలో ఎవరు చేయని విధంగా మద్యం కుంభకోణం చేశారు
ఇందులో కింది స్థాయి నుంచి అధికారులు, మిథున్ రెడ్డి వరకు అంతా అరెస్టు అవుతున్నారు
ఈ కేసులో కొందరు అప్రూవర్ గా మారుతున్నారు
త్వరలో పెద్ద తలకాయలు కూడా అరెస్టు అవుతాయి
జైలుకు వెళ్లినా కూడా మిథున్ రెడ్డి దొర లాగానే వ్యవహరిస్తున్నాడు
కోర్టు ఇచ్చిన ఆదేశాలను తప్పకుండా జైలు అధికారులు పాటిస్తారు
రెడ్ బుక్ అమలు చేసి ఉండి ఉంటే పరిస్థితి వేరే లాగా ఉండేది
జగన్ రెడ్డి ఒక మానవత్వం లేని నాయకుడు
అందుకే ఒక వ్యక్తి తన వాహనం టైర్ కింద పడ్డా.. శవాన్ని పక్కకు తోసి పర్యటన సాగించాడు.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## రాప్తాడు నియోజకవర్గం జిల్లా, నియోజకవర్గ మరియు మండల స్థాయి అనుబంధ విభాగాల సమావేశం



రాప్తాడు, జూలై 25 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గంలో జరగబోయే "రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో" కార్యక్రమానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేసిన రాప్తాడు నియోజకవర్గ సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి
కూటమి ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులు వాళ్ల నియోజకవర్గ కార్యకర్తలకు ప్రజలకు దూరంగా ఉండవాల్సి వచ్చింది కావున ప్రతి ఒక్కరూ బాధ్యత భావించి ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేసేలా మండల మరియు గ్రామస్థాయిలో కార్యకర్తలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చిన రాప్తాడు నియోజకవర్గం సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి

## కౌకుంట్ల లో కృష్ణమ్మకుజలహారతి



- ఆర్థిక మంత్రిపయ్యావుల సోదరుల ఆదేశాలతో
- పంటలు పుష్కలంగా పండాలని ప్రార్థనలు.

ఉరవకొండ, జూలై 25 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాలు మెరుకు శుక్రవారం కౌకుంట్ల లో హంద్రీనీవా కాలవ దగ్గరటీడీపీ నాయకులు కృష్ణమ్మ కు జలహారతి నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతో పంటలు పుష్కలంగా పండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమం లో పెద్ద కౌకుంట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం,మాజీ సర్పంచ్ ఎర్రి స్వామి, క్లస్టర్ ఇంచార్జ్ బ్యాంకు వెంకటేష్ లు సర్పంచ్ ఎల్లప్ప ఆంజనేయ ప్రసాద్ మోపిడి ధనంజయ సుబ్రహ్మణ్యం గాలి శ్రీనివాసులు వార్డ్ మెంబర్ బొబ్బిలి సిద్దప్ప బొజ్జ రెడ్డి బ్యాంకు వీరన్న, యాలిపి మారుతి,సొల్లాపురం రామకృష్ణ,, బాల చంద్ర, పాట్ల హనుమంతప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ ఎస్సైని సన్మానించిన కమిటీ చైర్మన్ శరత్



ఉరవకొండ, జూలై 25 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణంలో వెలిసిన చౌడేశ్వరి దేవి జయంతోత్సవాలు వేడుకలో భాగంగా శుక్రవారం ఉరవకొండ ఎస్సై జనార్ధన్ నాయుడు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఎస్సై ని చౌడేశ్వరి దేవి ఆలయం కమిటీ చైర్మన్ కొత్త, శరత్ సన్మానించారు. పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని శ్రావణమాసం మొదటి శుక్రవారం కావడంతో వివిధ పుష్పాలతోనూ, ఆభరణాలతోనూ అమ్మవారిని సుందరంగా అలంకరించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అనుమతి లేకుండా రోడ్ల పక్కన చెట్లు నరకడం నేరం -వాల్టా చట్టం-2002 ప్రకారం తీవ్రమైన నేరం.




ఉరవకొండ, జూలై 25 (అనంత ప్రభ)
అనుమతి లేకుండా రోడ్ల పక్కన నాటి నచ్చట్లను నరకటం వాల్టా చట్టం ప్రకారం పెద్ద నేరమే అవుతుంది. అందుకు బాధ్యులు జరిమానాతో సహా శిక్షార్హులు
అనంతపురం జిల్లాలోని బొమ్మన హాల్ ఉద్దేహాళ్ తదితర మండలాల్లో విద్యుత్ శాఖ సిబ్బంది రెవెన్యూ శాఖ, అటవీ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా యదేచ్చగా చెట్లు నరుకుతూ వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తోంది. తద్వారా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందనే భావనలు ఆయా మండల ప్రజల్లో, బాటచారుల్లో వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆకృత్యాలపై జిల్లా అధికారులు తక్షణమే సమగ్ర విచారణ జరిపి దోషులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు
వాల్టా చట్టం నీటి, భూమి, చెట్ల సంరక్షణ కోసం రూపొందించబడింది. రోడ్ల పక్కన ఉండే చెట్లు కేవలం అలంకరణ కోసమే కాకుండా పర్యావరణ సమతుల్యతకు, కాలుష్య నియంత్రణకు, భూగర్భ జలాల పెంపుదలకు చాలా అవసరం.
వాల్టా చట్టం ప్రకారం పర్యవసానాలు
అనుమతి లేకుండా రోడ్ల పక్కన చెట్లు నరికితే ఎదురయ్యే ప్రధాన పర్యవసానాలు ఇలా ఉన్నాయి:
కఠిన జరిమానాలు:నరికిన ప్రతి చెట్టు విలువకు కనీసం రెండు రెట్లు, గరిష్టంగా ఐదు రెట్ల వరకు జరిమానా విధించవచ్చు ఒకవేళ ఇదే నేరాన్ని మళ్ళీ చేస్తే, మొదటిసారి విధించిన జరిమానాకు రెట్టింపు శిక్ష ఉంటుంది. చట్టపరమైన చర్యలు:ఈ నేరాన్ని బట్టి, ఇది నాన్-బెయిలబుల్ నేరంగా పరిగణించబడితే, సంబంధిత వ్యక్తులను అరెస్టు చేసే అవకాశం ఉంటుంది. జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంది. అధికారుల బాధ్యత:రోడ్ల పక్కన చెట్లు ప్రభుత్వ ఆస్తిగా పరిగణించబడతాయి. వాటిని తొలగించాలంటే రెవెన్యూ శాఖ లేదా అటవీ శాఖల నుండి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. సాధారణంగా, రోడ్ల పక్కన చెట్లను నిర్వహించే బాధ్యత అటవీ శాఖ లేదా స్థానిక సంస్థల పరిధిలోకి వస్తుంది.
చెట్లను ఎందుకు నరకకూడదు?
రోడ్ల పక్కన ఉండే చెట్లు అనేక విధాలుగా ఉపయోగపడతాయి: వాతావరణ నియంత్రణ: వేసవిలో నీడను అందించి ఉష్ణోగ్రతలను తగ్గిస్తాయి.

కాలుష్య నియంత్రణ: వాహనాల పొగ నుండి వెలువడే కాలుష్య కారకాలను పీల్చుకుని గాలిని శుభ్రపరుస్తాయి.
శబ్ద కాలుష్య తగ్గింపు: రోడ్డు రద్దీ వల్ల వచ్చే శబ్దాన్ని తగ్గిస్తాయి.
భూగర్భ జలాల పెంపు: వర్షపు నీరు భూమిలోకి ఇంకడానికి సహాయపడతాయి.సౌందర్యం: రోడ్లకు పచ్చదనాన్ని, అందాన్ని ఇస్తాయి.
చెట్లను తొలగించాల్సిన అవసరం వస్తే ఏం చేయాలి?
ఒకవేళ ఏదైనా చెట్టు వల్ల రోడ్డు భద్రతకు లేదా ఇతర ప్రజా ప్రయోజనాలకు ఆటంకం కలుగుతుందని భావిస్తే, సంబంధిత అటవీ శాఖ లేదా స్థానిక మున్సిపల్/పంచాయతీ అధికారులకు రాతపూర్వకంగా దరఖాస్తు చేయాలి. వారు పరిస్థితిని పరిశీలించి, అవసరమైతే చెట్టును తొలగించడానికి లేదా వేరే చోటికి మార్చడానికి అనుమతులు ఇస్తారుపర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. అనుమతి లేకుండా చెట్లను నరకడం వల్ల వ్యక్తిగతంగానే కాకుండా పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం వాటిల్లుతుంది.

AP 4PG 26 07 2025 saturday qxp_Layout 1 26-07-2025 05:30 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?

కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ. 50 లక్షల నుంచి రూ. 75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?




సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

దేవీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com